సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ


బాధితుడికి సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల, మే 17 : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన అయితరాజు సాయికుమార్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.38వేల చెక్కు శనివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పొలగోని స్వామి, నాయకులు పల్లపు బుద్ధుడు, పట్ల జనార్దన్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

డీలర్‌కు ఈపాస్ యంత్రాన్ని అందిస్తున్న కలెక్టర్

నల్లగొండ, మే 17: డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం పానగల్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన, ఎరువుల డీలర్లకు ఈ పాస్ మిషన్లు అందచేసే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విత్తనాల విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని, పాదర్శకత పాటించాలని సూచించారు. రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. డీలర్లు విత్తన నాణ్యత విషయంలో అవసరమైతే కంపసాగర్‌లో పరీక్షలు చేయించుకోవాలని, రైతులు కూడా చేసుకోవచ్చని తెలిపారు. డీలర్లు తప్పనిసరిగా షాపుల ముందు ప్రభుత్వం నిర్దేశించిన ధరలను ప్రదర్శించాలన్నారు. డీలర్లు మానవీయ కోణంలో ఆలోచించి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించవద్దని, నకిలీ విత్తనాలు అమ్మేవారిని ప్రోత్సహించవద్దని సూచించారు. కోరమండల్ కంపెనీ వారు టెక్నికల్ స్టాఫ్‌ను పెంచి ఈ పాస్ యంత్రాలపై డీలర్లకు అవగాహన కల్పించాలన్నారు. డీఏఓ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని శాఖల సహకారంతో యాసంగి సీజన్‌లో రాష్ట్రంలోనే అత్యధిక దాన్యం పండించిన జిల్లాగా నల్లగొండను నిలిపామని, వానాకాలం సీజన్‌లో కూడా 11లక్షల ఎకరాలు సాగు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోరమండల్ సీజీఎం వెంకటేశ్వర్లు, డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సుంకరి వెంకటేశ్వర్లు, బొంగరాల రవీందర్, నాగరాజు, రామ్మూర్తి, ఏఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు : ఏఓ

నకిరేకల్, మే 17 : విత్తన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ఎండీ జానిమియా హెచ్చరించారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని నిమ్మమార్కెట్‌లోగల రైతువేదికలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లతో వానకాల సీజన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు ఎమ్మార్పీకే అందించాలన్నారు. సమావేశంలో ఏఈఓలు హిదాయతుల్లా, ఆత్మ బీటీఎం విక్రమ్ సందీప్, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు సకాలంలో సరుకులు అందించాలి

- తాసీల్దార్ శ్రీధర్‌బాబు

చందంపేట, మే 17 : రేషన్ కార్డుదారులకు డీలర్లు సరుకులను సకాలంలో అందించాలని తాసీల్దార్ డి.శ్రీధర్‌బాబు సూచించారు. శనివారం తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు వంద శాతం అందజేయాలని ఆదేశించారు. రేషన్ దుకాణం వద్ద బోర్డును ప్రదర్శించాలని, కొత్త రేషన్ కార్డుదారులకు తగిన సమాచారం అందించి సన్న బియ్యం అందించాలని సూచించారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ హలీమ్, అనిల్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గన్నెబోయిన మల్లేశ్‌యాదవ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

టీఆర్‌జీఎస్ జిల్లా సమాచార కార్యదర్శిగా రాజునాయక్

నియామకపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

తిరుమలగిరి(సాగర్), మే 17: తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా సమాచార కార్యదర్శిగా మండలంలోని ఎర్రచెరువుతండా గ్రామానికి చెందిన రమావత్ రాజునాయక్ ఎంపికయ్యాడు. శనివారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జవహర్, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ రాజునాయక్‌కు నియామకపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేశ్‌నాయక్, రాములు నాయక్, లాలు, రమేశ్ పాల్గొన్నారు.

సుందరయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ, మే 17: ఈ నెల 19న మిర్యాలగూడలో నిర్వహించే సుందరయ్య 40వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక సీపీఎం కార్యాలయం నుంచి ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సీపీఎం కార్యాలయంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, నాయకులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ముడావత్ రవినాయక్, అయూబ్, ఎండీ.అంజద్, బొచ్చు కోటిరెడ్డి, లక్ష్మీనారాయణ, భిక్షాలు పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

NAME CHANGE
I **B.LENIN KUMAR** S/o B.GOPAIAH R/o.H.No. 2-74/1, Brahmanapally village, Gundala Mandal, Yadadri Bhuvanagiri District, Telangana-508277 changed my name from B.LENIN KUMAR S/o.B.GOPAIAH to **BONAGIRI LENIN KUMAR S/o.BONAGIRI GOPAIAH.**
NLG-

CHANGE OF NAME
I **MUNUKUNTLA PADMAVATHI** W/o. Munukuntla Shekar, R/o.H.No.6-3-1200, Savarkar Nagar, Nalgonda Town & Dist. I inform that my Aadhar Card, Pan card, Passport I hereby declare and confirm that my name **MUNUKUNTLA PADMAVATHI** and **MUNUKUNTLA PADMA** both names belongs to one and the same person only therefore consider it.

BUSINESS OFFER
★**Wanted Investor for Gents Hair** Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740.
NT-Raju Yadav

FINANCIAL SERVICES
★**Sharing-Properties available** for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491-All

WANTED
★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్** నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

PLOT FOR SALE
★**హయత్ నగర్, కుంట్లూర్ 200 గ॥,** పసుమాముల 300 గ॥, లస్కర్‌గూడ 200 గ॥ ప్లాట్లు అమ్మకానికి కలవు (నో బ్రోకర్స్). 9390189907.
NT-331095

అక్రమంగా మట్టి దందా

- అనుమతులు లేకుండానే టిప్పర్ల ద్వారా తరలింపు
- దెబ్బ తింటున్న రహదారులు
- దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్

వేములపల్లి, మే 17: వేములపల్లి మండలంలో అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్నది. మండలంలోని శెట్టిపాలెం, వేములపల్లి సమీపంలోని వ్యవసాయ భూముల నుంచి కొంత మంది భారీ జేసీబీలతో రైతుల పొలాల్లోంచి మట్టిని తవ్వి టిప్పర్ల సాయంతో మిర్యాలగూడకు తరలిస్తున్నారు. మట్టి తవ్వకానికి అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వానికి సెస్ చెల్లించకుండానే ఇష్టారాజ్యంగా మట్టి రవాణా చేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా టిప్పర్లతో తరలిస్తున్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో రైస్ మిల్లుల నిర్మాణానికి, వెంచర్లకు మట్టికి భారీ డిమాండ్ ఉండడంతో ప్రభుత్వ అనుమతులు లేకుండానే లక్షల విలువ చేసే మట్టి తరలిపోతున్నది. టిప్పర్ మట్టికి రూ.3వేల నుంచి రూ.4వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. నిత్యం 20 నుంచి 25 టిప్పర్ల ద్వారా మట్టి రవాణా చేస్తున్నారు. మట్టిలోడ్‌తో నడుపుతున్న టిప్పర్ల వల్ల రహదారులు దెబ్బతిన డంతో పాటు దుమ్ముతో రోడ్డు సమీప ఇండ్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. శెట్టిపాలెం గ్రామం సమీపంలో సాగర్ ఎడమకాల్వ కట్ట పైనుంచి ప్రతిరోజు భారీ సైజు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నప్పటికీ ఎన్ఎస్పీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా మట్టి రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం

అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం. స్థానికులు సమాచారం అందిస్తే సిబ్బందిని పంపించి టిప్పర్లను, జేసీబీలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయిస్తాం.
- హేమలత, తాసీల్దార్, వేములపల్లి

ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం : ఏపీఓ

కట్టంగూర్, మే 17 : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఏపీఓ కడెం రామ్మోహన్ తెలిపారు. మండలంలోని ఈదులూరు గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద నిర్వహిస్తున్న సామాజిక చేపల పెంపకం గుంతను శనివారం పరిశీలించారు. కూలీల మస్టర్‌ను తనిఖీ చేశారు. కమ్యూనిటీ చేపల గుంతల ద్వారా అన్ని వర్గాల వారికి ఉపాధి లభిస్తుందన్నారు. కొలతల ప్రకారం రూ.307 కూలి అలభించేలా పనులు చేయించాలని సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి యాదగిరి, సిబ్బంది ఉన్నారు.

27 నుంచి సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మాల్, మే 17: చింతపల్లి మండల కేంద్రంలో సాగర్-హైదరాబాద్ రోడ్డు పక్కన ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయ 18వ వార్షికోత్సవాలు ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య తెలిపారు. శనివారం ఆలయంలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్సవాల్లో భాగంగా స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి పద్మావతి అండాళ్ కళ్యాణ మహోత్సవాన్ని కొడకొండ్ల రామశరణ్, శానగొండ శివ కిరణ్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు వూరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమల్ల శ్రీను, గొవిందు యాదగిరి ఏర్పాట్లు చేస్తున్నారు.

గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ మెంబర్‌గా మిర్యాలగూడ వాసి

జ్యూరీ మెంబర్‌గా ఎంపికైన మధు

మిర్యాలగూడ, మే 17: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ ఫిలిం అవార్డ్స్-2025 జ్యూరీ మెంబర్‌గా మిర్యాలగూడకు చెందిన సీనియర్ జర్నలిస్టు వాకిటి మధును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్‌గా పనిచేసి రిటైర్ అయిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యులుగా కూడా ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు.

వేములపల్లి తాసీల్దార్‌గా హేమలత

బాధ్యతలు చేపట్టిన హేమలత

వేములపల్లి, మే 17: వేముపల్లి తాసీల్దార్‌గా హేమలత శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తాసీల్దార్‌గా పని చేసిన పుష్పలత కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కోర్టు భవనం పనుల పరిశీలన

నిడమనూరు, మే 17 : మండల కేంద్రంలో రూ.5 కోట్లతో నిర్మిస్తున్న కోర్టు భవనాన్ని శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు పరిశీలించారు. భవనం పనుల పురోగతిపై కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి భవనాన్ని అప్పగించాలని ఆదేశించారు. ఆయన వెంట నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి టి.స్వప్న, ఏఎస్ఐ జోజి, కోర్టు సిబ్బంది ఉన్నారు.

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కార్యవర్గం ఎన్నిక

రామగిరి, మే 17: స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ సంఘం జిల్లా నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రూపావత్ రవినాయక్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ శ్రీనునాయక్, ఉపాధ్యక్షులుగా రూపావత్ అనంతరాములు, ఎ. వెంకట్‌రెడ్డి, బ్రాహ్మచారి, కార్యదర్శులుగా వెన్నల, రూప, అనిత, కోశాధికారిగా జె.భాస్కర్ ఎన్నికయ్యారు.

ఇల్లు అద్దెకు కావాలంటూ వచ్చి..!

- వృద్ధురాలిపై దాడిచేసి నగలు చోరీ

గాయపడిన లక్ష్మమ్మ

నకిరేకల్, మే 17 : నకిరేకల్ పట్టణానికి చెందిన వృద్ధురాలిపై శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్న నగలు ఎత్తుకెళ్లారు. పట్టణంలోని వీటీకాలనీలో నివాసముంటున్న నాగులంచ లక్ష్మమ్మ(75) ఇంట్లో ఒంటరిగా ఉండగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు. తమకు ఇల్లు అద్దెకు కావాలంటూ లక్ష్మమ్మను అడిగారు. అద్దెకివ్వడానికి తన ఇంట్లో రూములు లేవని ఆమె బదులిచ్చింది. దాంతో వారు తమకు దాహం వేస్తున్నది మంచినీళ్లు కావాలని అడిగారు. వృద్ధురాలు నీళ్ల కోసం ఇంట్లోకి వెళ్తున్న సమయంలో ఇద్దరు ఆమె వెనుక నుంచి వెళ్లి దాడి చేశారు. ఆమె చేతులు, కాళ్లు కట్టేసి మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసు, చెతులకున్న వెండి గాజులు లాక్కొని పారిపోయారు. కొద్దిసేపటి తర్వాత కోలుకున్న లక్ష్మమ్మ కట్లు విప్పుకొని ఫోన్ ద్వారా బంధువులకు సమాచారం అందించింది. కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన లక్ష్మమ్మను నల్లగొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాధితురాలిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

ఆరోగ్య పరిరక్షణపై కూలీలకు అవగాహన

ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న జేవీవీ నాయకులు

వేములపల్లి, మే 17: మండలంలోని మొల్కపట్నం గోదాం వద్ద ఉపాధిహామీ కూలీలకు ఆరోగ్య పరిరక్షణపై జేవీవీ సీనియర్ నాయకులు పాదూరి రమణారెడ్డి, సత్యనారాయణరావు అవగాహన కల్పించారు. వేసవి దృష్ట్యా కూలీలు వీలైనంత వరకు ఉదయం వేళల్లోనే పనులు ముగించుకోవాలన్నారు. మార్కెట్‌లో దొరికే నూనెలకన్నా వేరుశెనగ, నువ్వులు, కుసుమలు, కొబ్బరి వంటి గానుగ ఆడించిన నూనెలను వినియోగించడం ఉత్తమమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంతో గుర్తించబడిన జెనరిక్ మందులను వాడాలని, వాణిజ్య ప్రకటనలను చూసి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు భాగ్యమ్మ పాల్గొన్నారు.

తుమ్మడం వాసికి అంబేద్కర్ జాతీయ అవార్డు

అవార్డు అందుకుంటున్న కిశోర్‌కుమార్

నిడమనూరు, మే 17 : మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన సంగీత కళాకారుడు పల్లె కిశోర్‌కుమార్‌కు అంబేద్కర్ జాతీయ అవార్డు లభించింది. చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ చారిటబుల్ ట్రస్ట్ వారు దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్న వ్యక్తులను గుర్తించి జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. ఢిల్లీలోని లోక కళామంచి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎస్టీ చీఫ్ కమిషనర్ రహిమాన్, ఆర్గనైజింగ్ సభ్యుడు చిన్నారావు కిశోర్‌కుమార్‌కు అవార్డు అందించారు. 15 సంవత్సరాలుగా సంగీత కళాకారుడిగా తెలుగు నాటకరంగ పద్యాలు, తెలుగు సాహిత్య రచయిత, తబలా కళాకారుడిగా అందిస్తున్న సేవలకుగానూ అవార్డును అందించారు.

పచ్చిరొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి : ఏఓ

కట్టంగూర్, మే 17 : పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నామని, రైతులు వీటి ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గిరిప్రసాద్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కట్టంగూర్, ఈదులూరు ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో రాయితీపై రైతులకు అందిస్తున్నామన్నారు. 30 కిలోల జీలుగ బస్తాకు రూ.2,137గా ధర నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్‌తో రావాలని సూచించారు.

క్రీడాకారులకు జర్కిన్లు అందజేత

తిరుమలగిరి(సాగర్), మే 17: మండలంలోని రంగుండ్ల గ్రామ యువతకు సమాజ సేవకుడు పగడాల సైదులు శనివారం కబడ్డీ, క్రికెట్ కిట్లతో పాటు క్రీడా జర్కిన్లను అందించారు. ఈ సందర్భంగా గ్రామ యువత ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

21న నల్లగొండలో బహిరంగ సభ

రామగిరి, మే 17: వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం వ్యతిరేకంగా, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ నెల 21న నల్లగొండలో ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు బోర్డు బాధ్యులు మౌలానా బషీర్ ఖాస్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6గంటలకు గడియారం సెంటర్‌లో సభ ఉంటుందని, ముస్లింలు అధిక సంఖ్యలో హాజరై విజయవతం చేయాలని కోరారు.

నిరుపయోగంగా బస్ షెల్టర్

చెన్నంనేనిపల్లి గ్రామంలోని గేటు వద్ద కంపచెట్ల మధ్యన ఉన్న బస్‌షెల్టర్

కొండమల్లేపల్లి, మే 17 : మండలంలోని చెన్నంనేనిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో మూలమలుపు(గేటు) వద్ద నిర్మించిన బస్ షెల్టర్ నిరుపయోగింగా మారింది. బస్ షెల్టర్ చుట్టూ కంప చెట్లు పెరగడంతో అసలు కనిపించడం లేదు. ఈ రోడ్డులో ప్రయాణించే ప్రజలు బస్సులు, ఆటోల కోసం వేచి చూసేందుకు వీలుగా దీనిని గతంలో నిర్మించారు. అయితే సంబంధిత అధికారులు దాని నిర్వహణను పూర్తిగా విస్మరించడంతో ప్రస్తుతం పరిసరాల్లో పిచ్చి మొక్కలు, కంప చెట్లు పెరిగాయి. దాంతో కనీసం అందులోకి వెళ్లడానికి కూడా దారి లేని పరిస్థితి నెలకొంది. దాంతో ప్రయాణికుల కోసం రూ.లక్షలు వెచ్చించి కట్టిన బస్ షెల్టర్ నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ప్రజలు బస్సుల కోసం రోడ్డుపైనే ఎండలో నిల్చోవాల్సి వస్తున్నది. సంబంధింత అధికారులు స్పందించి బస్ షెల్డర్‌తో పాటు పరిసరాలను శుభ్రం చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి కె.అనిత

చందంపేట(దేవరకొండ), మే 17 : జూన్ 14న దేవరకొండ మున్సిఫ్ కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత సూచించారు. శనివారం దేవరకొండ కోర్టు ఆవరణలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్న విషయాలకు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న క్రిమినల్, సివిల్ కేసుల కక్షిదారులు రాజీ పడేలా అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమా మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్నాటి సురేశ్, న్యాయవాదులు ప్రసాద్, రాములు, యాదయ్య, కృష్ణ, జున్ను ఇద్దయ్య,
సంతోశ్‌కుమార్, సీఐలు, ఎస్ఐలు, అధికారులు పాల్గొన్నారు.

కాశయ్యకు ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

దుర్గమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

తిరుమలగిరి(సాగర్), మే 17: మండలంలోని బోయగూడెం గ్రామానికి చెందిన మాతంగి కాశయ్య మాతృమూర్తి దుర్గమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి శనివారం గ్రామానికి వెళ్లి దుర్గమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, మాజీ సర్పంచులు నెమలి కృష్ణారెడ్డి, వంగూరి కృష్ణప్రసాద్, నాయకులు కూన్‌రెడ్డి లింగారెడ్డి, మాలె సత్యంరెడ్డి, నెమలి దుర్గారెడ్డి, తెనాలి సాయిరాంరెడ్డి, రాజు, రవి ఉన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, మే 17 : ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 327 (ఐఎన్‌టీయూసీ) జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు ఎం.సురేశ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు అమర్‌కుమార్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ అబ్బాస్ అలీ, డివిజన్ అధ్యక్షుడు కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, కార్యదర్శి శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ కమిటీ

జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యవర్గం

మిర్యాలగూడ, మే 17: జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ కమిటీని శనివారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా దాసర్ల దుర్గమ్మ, కార్యదర్శిగా ఎర్రబోతు పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డి.శాంతి, ఉపాధ్యక్షురాలిగా ఎర్ర ప్రమీల, సహాయ కార్యదర్శిగా కోటమ్మ, కోశాధికారిగా పోలేపల్లి మమతతోపాటు ముగ్గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. దాంతో పాటు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షురాలిగా మామిడి మార్తమ్మ, కార్యదర్శిగా ఎస్‌కే. షమీం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుమ్మకొండ అంజమ్మ, ఉపాధ్యక్షురాలిగా లీల, సహాయ కార్యదర్శిగా ఎర్రమాద సులోచన, కోశాధికారిగా సయ్యద్ నూరితోపాటు మరో ముగ్గురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

పెద్దవూరలో ఈదురు గాలుల బీభత్సం

పెద్దవూరలో ఈదురు గాలులకు విరిగి పడిన చెట్లు

పెద్దవూర, మే 17: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దాంతో పలు గ్రామాల్లో చెట్లు విరిగి రోడ్లపై అడ్డంగా పడ్డాయి. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు విరిగి పడ్డాయి. పలు గ్రామాల్లో రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది